## మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 5 : పర్యావరణాన్ని కాపాడడంతో పాటు పూజకు శ్రేష్టమైన మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించి పూజించాలని సనాతన హిందూ ఉత్సవ సమితి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి పిలుపునిచ్చారు. గురువారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే తమ సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. వినాయక చవితి రోజున ఉదయం 8 గంటలకు శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠం వద్ద మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. వినాయక మండపాల యువకులు సైతం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని కోరారు. కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి గెడం మాధవ్, సభ్యులు రవీందర్, మదస్తూ సంతోష్, ఉపలంచివార్ కృష్ణ, దుర్వా సురేశ్, ప్రకాష్ రాథోడ్, దిలీప్ పాల్గొన్నారు.

## ముగిసిన భజన కార్యక్రమం

ఎదులాపురం, సెప్టెంబర్ 5 : పట్టణంలోని వార్డు నంబర్44 పరిధిలో గల భక్తాపూర్‌లోని వీర్ హనుమాన్ ఆలయంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకోని నెల రోజులుగా నిర్వహిస్తున్న భజన కార్యక్రమం గురువారం ముగిసింది. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భజన సంకీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాళ్ల విఠల్, రామస్వామి, ఆలయ పూజారి యాదవ్ రావు, గంట భగవండ్లు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 5 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సామాజికవేత్త ముడుపు మౌనిష్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని టీచర్స్ కాలనీలో యువకులతో కలిసి సొంత ఖర్చులతో బ్లిచింగ్ చేశారు. మురికి కాలువాలు, నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో బ్లిచింగ్ పౌడర్ చల్లుతూ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త ముడుపు మౌనిష్ రెడ్డి మాట్లాడుతూ.. వర్ష కాలం సీజనల్ వ్యాధులు ప్రబలే కాలమన్నారు. ఈ క్రమంలో దోమలు పెరిగి డెంగ్యూ, డయేరియ, టైఫాయిడ్, మలేరియ లాంటి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయన్నారు.

## గంజాయి విక్రేతల అరెస్టు

గంజాయి విక్రేతలను అరెస్టు చూపుతున్న పోలీసులు

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్5 : నిర్మల్‌లో గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు గురువారం ఉదయం పట్టణ ఎస్ఐ రమేశ్, సిబ్బంది ముందస్తు సమాచారంతో పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలోని చాచా టీ సెంటర్ వద్ద ఉండగా చౌస్ అబ్రార్ అలియాస్ అబ్రార్ బిన్ సయీద్, షేక్ రఫాయి అనే వ్యక్తులు ఒక ప్లాస్టిక్ కవర్‌లో విడి గంజాయి తీసుకొని తమ కస్టమర్లకు అమ్ముదామని వెళ్తుండగా వీరిని పట్టుకొని విచారించగా వారి మిత్రుడు మహ్మద్ అయాన్ కలిసి విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఖైసాకు చెందిన వారి వద్ద కొని తమ కస్టమర్లకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి ఒక కిలో 200 గ్రాములు గంజాయి స్వాధీనపరచుకొని ఇద్దరిని గురువారం రిమాండ్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎవరైనా గంజాయి విక్రయిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, వారి పేర్లు రహస్యంగా ఉంచుతామని తెలిపారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నర్సాపూర్ (జి), ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయులు

బేల : ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

నిర్మల్‌అర్బన్/బేల/ఇచ్చోడ/నార్నూర్/ఖానాపూర్‌రూరల్/బోథ్/ముథోల్/తలమడుగు/భీంపూర్/లోకేశ్వరం/లక్ష్మణచాంద/సోన్/దిలావర్‌పూర్, /నర్సాపూర్ (జి)/కుంటాల /ఖైసా /దస్తురాబాద్/కడెం/సారంగాపూర్/ఉట్నూర్ రూరల్/బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 5 : నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో గురువారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక అన్ని ప్రభుత్వ పాఠశాలతో పాటు పట్టణంలోని వాసవి ఉన్నత, కిడ్స్, ఓలంపియాడ్, శాంతినికేతన్, బాష్యం, విన్నర్స్, వశిష్ట ఇంపర్స్ ఈ టెక్నో పాఠశాల, వేదం, బచ్‌పన్, విజయ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాదాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోదించారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

బేల ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు ప్రభుత్వ పాఠశాలలో, కీర్తన డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు గురువులకు సన్మానం చేశారు.

బోథ్, సెప్టెంబర్ 5 : మండంలో శ్రీసరస్వతి శిశుమందిర్, వేదం, నాగభూషణం పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులు బోధించారు. అంతకుముందు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూజలు చేసి నివాళులర్పించారు.

సిరికొండ, ఇచ్చోడ మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్యార్థులకు మారి పాఠాలు బోధించారు.

నార్నూర్,గా దిగూడ ఉమ్మడి మండలంలో పాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, సిబ్బంది స్థానంలో విద్యార్థులు విద్యబోధనతో పాటు పలు కార్యక్రమాలు చేపట్టారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతి అందజేశారు.

ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్‌లో ప్రభుత్వ పాఠశాలతో పాటు విజేత ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయదినోత్సవంను నిర్వహించారు.

ముథోల్‌తో మండలంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు.

తలమడుగు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

భీంపూర్ మండలంలోని కరంజి(టి), అంతర్గాం, వడూర్ తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కరంజి(టి)లో చింతల రాంరెడ్డి మాస్టారుకు పూర్వ విద్యార్థులు పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

ఉట్నూర్ రూరల్ మండలంలోని సాలేవాడ(బీ) గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాదవ్ చంద్రకాంత్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

లోకేశ్వరం మండలంలోని ప్రముఖ విశ్రాంత ఉపాధ్యాయులు మల్కారెడ్డి, రవీంధర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గంగాకిషన్ వార్డెన్‌ను ఘనంగా సన్మానించారు.

లక్ష్మణచాంద ఉపధ్యాయ దినోత్సవాన్ని మండలంలోని అన్ని పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఆయాపాఠశాలలో ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు.

సోన్ మండల కేంద్రంతో పాటు పాక్‌పట్ల, న్యూవెల్మల్ బొప్పారం, సిద్దులకుంట, మాదాపూర్, నిర్మల్ మండలంలోని వెంగ్వాపేట్, రత్నాపూర్‌కాండ్లీ, మేడిపెల్లి, నీలాయిపేట్, డ్యాంగాపూర్, అక్కాపూర్, ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బజార్‌హత్నూర్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల్లో, మండలకేంద్రంలోని శ్రీసరస్వతి శిశుమందిర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆదర్శపాఠశాల,ఆశ్రమపాఠశాల,యువజన సంఘల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

దిలావర్‌పూర్‌లో సిర్గాపూర్‌లోని ప్లేయర్ పాఠశాలలో, లోలంలోని లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో,దిలావర్‌పూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా మాద్యమిక అధికారి సీఎచ్ ప్రభాకర్, నిర్మల్ జిల్లా విశ్రాంత జిల్లా మాద్యమిక అధికారి క్రిస్టోఫర్ అలెగ్జేండర్‌లను ఘనంగా సన్మానించారు.

నర్సాపూర్ (జి) మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పరిస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన స్థానిక నర్సాపూర్ (జి) తెలుగు, ఇంగ్లీష్ మీడియం నుండి చాట్ల భూమేష్, సాయిని మోహన్ రావులను ప్రధానోపాధ్యాయులు ఎం. కిషన్‌రావు, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని అరవింద హైస్కూల్ నర్సాపూర్ (జి)లో విశ్రాంత ఉపాధ్యాయులు ప్యాట్ల రాజారెడ్డి, చాట్ల దామోదర్‌లను గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు.

కుంటాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జేఎల్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టీచర్స్ డే ను జరుపుకున్నారు. విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ చేసిన సేవలు, జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర గురించి వివరించారు.

ఖైసా పట్టణంలో పిల్లలు ఉపాధ్యాయులకు పాదాభివందనంతో పాటు సత్కరించారు. వేదం, గోపాల్ రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గౌతమి పాఠశాలలో ఈ వేడుకలను నిర్వహించారు.

కడెం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురష్కరించుకొని పాఠశాలల్లో విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠశాల నిర్వాహణతో పాటు, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కడెం మండలకేంద్రంలోని జడ్పీ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు అభినందనీయమని పలువురు కొనియాడారు.

సారంగాపూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

దస్తురాబాద్ మండల కేంద్రంలో హెచ్ఎం కోట వేణు ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయులు గంగారాం, వెంకన్న, లక్ష్మి రాజం, సుదర్శరన్, సత్యనారాయణ గౌడ్, భూపతి రెడ్డి, కేవీ నర్సయ్యలను సన్మానించి మెమోంటోలను అందజేశారు.

## కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల పర్యటన

ఎదులాపురం, సెప్టెంబరు 5 : ఆదిలాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్తవేత్తలు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ డి. మోహన్ దాస్, డాక్టర్ పోశాద్రి, డాక్టర్ శివప్రసాద్‌లు గురువారం జైనథ్, బేల, తలమడుగు మండలాల్లో వర్షాలతో నష్టపోయిన పంటలను పరిశీలించారు. పంటలు నష్టపోకుండా రైతులకు పలు సూచనలు చేశారు. వర్షాల కారణంగా పంటల్లో నీరు నిలిచి ఉందని రైతులు కాలవల ద్వారా నీటిని బయటకు పంపించే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువులను అందించాలన్నారు. పత్తి పంటలో మొక్కలు వలిపోయి పారావిల్డ్ గమనించినట్లయితే 19:19:19 ఫార్ములా4, 5 లీటర్ నీటిలో కలిపి పిచ్‌కారీ చేయాలన్నారు. పత్తి పంటలో ఎండు తెగులు కనిపించినట్లయితే కాపర్ ఆక్సీక్లోరైడ్ మూడు గ్రాము

తలమడుగులో పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

లు లీటర్ నీటిలో కలిసి మొక్క పిచ్‌కారీ చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో పత్తి పంటలో రసం పీల్చే పురుగులు, తెల్లదోమ, పచ్చదోమ, పేరిగే ఆవకాశం ఉన్నందునా నివారణకు మందులు పిచ్‌కారీ చేయాలన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ఖైసా, సెప్టెంబర్, 5 : పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురికి సీఎం సహాయనిధి చెక్కులను మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు. సూర్యవంశీ రూపాలికి ఒక లక్ష 40 వేలు, కే. రమేష్‌కు రూ. 9,500, బీ. సత్తెమ్మ రూ. 60,000 అందజేశారు. ఈ చెక్కుల పంపిణీలో ఆనంద్‌రావు పటేల్, తూము రాజేశ్వర్, శంకర్ చౌహన్, దత్తు గౌడ్, మహిపాల్ రెడ్డి, దత్తురాం పటేల్, సంతోష్, తదితర నాయకులు ఉన్నారు. మండలంలోని రాజురా గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ నిర్మాణం కోసం రూ. 2.50 లక్షలు, జుమ్డా గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ. 2 లక్షలు, మర్లగొండ గ్రామంలో ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 2 లక్షలు, రాంనాయక్ తాండా గ్రామంలో సీసీ వాల్ ఓపెన్ వెల్ నిర్మాణం కోసం రూ. 2 లక్షలు, రంగశివిని తాండా నుంచి మెదన్‌పూర్ తాండా వరకు గ్రావెల్‌కు రూ. 3 లక్షలు, సేవదాస్ నగర్ తాండాలో బోరు మోటారు కోసం రూ. 1 లక్ష ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

## రైతులకు న్యాయం చేసేందుకు కృషి

భీంపూర్, సెప్టెంబర్5: ఆదిలాబాద్ జిల్లాలో పెన్‌గంగ, వాగుల ముంపుకు గురైన చేల విషయంలో న్యాయం కోసం మరింత శ్రద్ధ తీసుకుంటామని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. ఆయన గురువారం భీంపూర్ మండలం అర్లి(టి), వడూర్ శివార్లలో పెన్‌గంగ ముంపు చేలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ కష్టనష్టాలను వివరించారు. ఎకరాకు కనీసంగా రూ. 40 వేల వరకు సర్కారు ఇస్తేనే కొంత ఉపశమనం లభిస్తుందని ఈ సందర్భంగా రైతులు విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులందరికీ రుణమాఫీ, నష్టపరిహారం ఇచ్చే దిశగా కృతనిశ్చయంతో ఉన్నారని భోజారెడ్డి వివరించారు. డీసీసీబీ చైర్మన్‌తో కాంగ్రెస్ ఆడె గజేందర్, ఆత్రం సుగుణ , నారాయణరావు దేశ్‌ముఖ్ , అశోక్ , కొడిమెల దేవారెడ్డి తదితరులున్నారు.

## పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలి

ఉట్నూర్ రూరల్, సెప్టెంబర్ 5: పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి ఉంచాలని జడ్పీ డిప్యూటి సీఈవో కళాందిని అన్నారు. గురువారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా మండలంలోని కుమ్మరితాండ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో ప్రతి రోజు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు తప్పకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. గ్రామాలలోని ఎచ్ఎస్ఆర్ ట్యాంకులు నెలలో మూడు సార్లు కడుగాలని అన్నారు. గ్రామ పంచాయిటీ సిబ్బంది ఇంటింటికి తిరిగి చెత్త సేకరించాలని అన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా ప్రజలకు అవగాహణ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాంప్రసాద్, ఎంపీవో మహేష్, పంచాయితీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కూలిపోయిన ఇంటి పైకప్పు

కూలిపోయిన ఇంటిపై కప్పు

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 5 : మండలంలోని ప్రధాన్‌గూడ గ్రామానికి చెందిన గేడం హిరామన్, కమలబాయి దంపతులకు చెందిన ఇంటిపై కప్పు కూలిపోయింది. గురువారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నీరుపేద కుటుంబం పూరిగుడిసలో నివాసం ఉంటు జీవనం సాగిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షంతో ఇంటిపై కప్పు తడిసిపోయి కుప్పుకూలిపోయిందని, ఈ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు. అధికారులు ఇంటిని పరిశీలించి బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

## లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకున్న జడ్పీ సీఈవో

జైనథ్, సెప్టెంబర్ 5 : మండలకేంద్రంలోని లక్ష్మినారాయణ స్వామిని జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి గురువారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయనను అధికారులు స్వామివారి మెమోంటో, శాలువాతో అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రనాథ్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఖాజాముజిమొద్దీన్, ఆలయాధికారులు డి.సంపత్‌కుమార్, ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ వై.సాయి కిరణ్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాము ఇచ్చామని చెప్పడం సరికాదు

ఎదులాపురం, సెప్టెంబర్5 : భారీ వర్షాలో నష్టపోయిన వారి సహాయర్థం ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ తరపున ఒక్క రోజు వేతనం ఇవ్వడానికి అంగీకరించి సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చామని జేఏసీ కన్వీనర్ సంద అశోక్ అన్నారు. కానీ దీన్ని డిప్యూటి కలెక్టర్ల సంఘం నాయకుడు లచ్చిరెడ్డి తామే ఇచ్చామని చెప్పడం సరికాదని గురువారం టీఎన్జీవోస్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్నారు. వర్షాల కారణంగా ఆస్తీ, పంట, ప్రాణ నష్టం జరిగిందన్నారు. తమ వంతుగా ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ ఒక్క రోజు వేతనం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనికి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి కి వినతిపత్రం కూడా ఇచ్చామన్నారు. కానీ లచ్చిరెడ్డి మాత్రం అంత తామే ఇచ్చామని సోషల్‌మీడియా వేధికగా ప్రచారం చేయడం సిగ్గు చేటాన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కరం కోసం 205 గుర్తింపు సంఘాలతో ఏర్పాడిందన్నాగుర్తుచేశారు. పెండింగ్ డీఏ, ఏరియర్స్ బిల్లుల గురించి డిప్యూటి సీఎంకు విన్నవించడం జరిగిందన్నారు. ఉద్యోగులందరు తమ వైపు ఉన్నారని దుష్ప్రచారం చేయడం మనుకోవాలని హితవు పలికారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల నవీన్ కుమార్, టీజీఏ అధ్యక్షుడు శివకుమార్, డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు సర్దార్‌అలీ, నాల్గొతరగతి ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందిర, జేఏసీ నాయకులు సోగల సుందర్శన్ రెడ్డి, ఏ . తిరుమల్ రెడ్డి ఉన్నారు.

## ముగిసిన సహకారం సంఘం గడువు

ఎదులాపురం, సెప్టెంబరు 5 : ఆదిలాబాద్ జిల్లా పౌర సంబంధ ఉద్యోగుల సహకార సంఘం లిమిటెడ్ పాలకవర్గం ఐదు సంవత్సరాల పదవీ కాలం ముగియగా జిల్లా సహకార సంఘం జూనియర్ ఇన్‌స్పెక్టర్‌ను పర్సన్ ఇన్‌చార్జిగా నియమించారు. సంఘం సభ్యులు కొత్త పాలకవర్గాన్ని ఎన్నుకునేందుకు టీఎస్‌సీఎస్ యాక్టు 1964 ప్రకారం ఎన్నికల జాబితా తయారు చేసి వివరాలను జిల్లా సహకార అధికారికి సమర్పించాలని పర్సన్ ఇన్‌చార్జి సూచించారు. సంఘం సభ్యులు తమ పూర్తి వివరాలతో పాటు రెండు పాస్‌పోర్టు సైజ్ పోటోలతో కలెక్టర్ కార్యాలయంలో గల జిల్లా సహకార సంఘం అధికారి కార్యాలయంలో ఈ నెల 10 తేదీలోగా అందజేయాలని సూచించారు. గడువులోగా సభ్యులు తమ వివరాలు అందజేయక పోతే సంఘాన్ని నడుపటానికి ఇష్టం లేదని భావించి తదుపరి చర్యల కోసం జిల్లా సహకార అధికారికి లేఖ అందజేస్తామని అన్నారు.

## కలెక్టర్‌కు ఆహ్వానం

ఎదులాపురం, సెప్టెంబర్ 5 : సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షాను ఆహ్వానించారు. సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రమోద్ కుమార్ ఖత్రి, గెడం మాధవ్ గురువారం కలెక్టర్‌ను కలిసి మట్టి వినాయక విగ్రహాన్ని అందించారు. వినాయక చవితి రోజు శ్రీగోపాల కృష్ణ మఠం వద్ద చేపట్టే కార్యక్రమానికి ఆహ్వానించారు. 8 ఏళ్లుగా మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్న సమితి సభ్యులను కలెక్టర్ అభినందించారు..

## పద్మశాలీ నూతన కార్యవర్గం ఎన్నిక

పెంబి, సెప్టెంబర్ 5: పెంబి పద్మశాలీ నూతన కార్యవర్గ కమిటీని గురువారం పద్మశాలీ సంఘ భనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జోగు రమేశ్, ఉపాధ్యక్షుడిగా తులాల సదాశివ్, ప్రధాన కార్యదర్శిగా తులాల శంకర్, కోశాధికారిగా బి.రవిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులును శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో తులాల రాజలింగు, చింతకింది రాజన్న, కంఠం సదానందం, తులాల వెంకటరమణ, పోశేట్టి, భూమన్న, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు సరైన వైద్యం అందడం లేదు

ఎదులాపురం, సెప్టెంబర్ 5 : జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ప్రజలకు సరైన వైద్యం అందకపోవడానికి కారణం వైద్య పోస్టుల ఖాళీలేవని సీపీఎం రాష్ట్ర నాయకులు బంగారు రవి కుమార్ అన్నారు. గురువారం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆదిలాబాద్ రిమ్స్, సూపర్ స్పెషలిటీ దవాఖానతో పాటు పీహెచ్‌సీలల్లో ఉండాల్సిన వైద్యులకంటే తక్కువగా ఉన్నారన్నారు. 21 పీహెచ్‌సీల్లో 53 వైద్యులకు గాను 34 మంది ఉన్నారని 19 ఖాళీలున్నాయన్నారు. అదే విధంగా రిమ్స్ 83 మంది ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లకు గాను 49 మంది ఉన్నారని తెలిపారు. సూపర్ స్పెషలిటిలో 8 విభాగాల్లో 36 పోస్టులకు 9 మంది మాత్రమే ఉన్నారని, 120 నర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. దీని కారణంగా హైదరాబాద్, మహారాష్ట్రలకు తరలివెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. వైద్యఆరోగ్యాన్ని కాపాడాలంటే ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు దాదాపు 2వేల ఎకరాల్లో పత్తి, సోయ పంటలు నష్టం వాటిల్లిందన్నారు. రైతు కోలుకోవాలంటే ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, నాయకులు లంకరాఘవులు, పూసం సచిన్, అన్నమొల్ల కిరణ్ , పార్టీ సీనియర్ నాయకుడు బండిదత్తత్రే, జిల్లా కమిటీ సభ్యులుబోజ్జ ఆశన్న, ఆర్ మంజుల, ఆర్ సురేందర్ ఉన్నారు.

## ఉద్యోగాలు పొందడం సంతోషకరం

కుంటాల, సెప్టెంబర్, 5 : ఇటీవల గురుకుల పీఈటీ ఉద్యోగం పొంది న సాగర్, కలెక్టర్ నుండి ప్రశంసా పత్రం పొందిన పంచాయతీ కార్య దర్శి రాజబాపును గురువారం గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమం లో లైబ్రేరియన్ మెంగ రాజు, పాఠకులు సన్మానించారు. ఇక్కడ బీ. నరేష్, సున్నపు రమేష్, రాజు, విక్రమ్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు

తాంసి, సెప్టెంబర్ 5 : మండలంలోని సంక్షేమ వసతి గృహంలోని విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులు నరేందర్ అన్నారు. గురువారం మండలంలోని కప్పర్ల ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థులకు వైద్య పరీక్షలతోపాటు కంటి పరీక్షలు నిర్వహించి మందులు అం దించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా చేత